ప్రజలకు మంత్రి సుభాష్ దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రజలకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా దీపావళి పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అజ్ఞాన అంధకారం అనే చీకటిని వీడి విజ్ఞానమనే వెలుగుతో ప్రతి ఒక్కరూ ఆనందాల వెలుగుల్లో దీపావళి జరుపుకోవాలని ఆయన అభిలషించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

గురువుల జీవన పోరాటం..

- 50 రోజులుగా అధ్యాపకుల సమ్మె
- నవంబర్ 15 నుంచి పరీక్షలు
- అయోమయంలో విద్యార్థులు
- నవంబర్ 1 నుంచి నిరవధిక దీక్ష

సమ్మె శిబిరంలో అధ్యాపకులు

ప్రజాశక్తి-రాజోలు

సమాజంలో అధ్యాపకుల స్థానం ఎంత విశిష్టమైనదో అందరికీ తెలుసు. అలాంటి గురువులకు జీతం ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. అధ్యాపకులకు కొన్ని ప్రయివేట్ యాజమాన్యాలు అప్పు చేసి మరీ జీతాలు చెల్లిస్తారు. కోనసీమలో.. గురువులు జీతం కోసం బతుకు పోరాటం చేస్తున్నారు. తమకు జీతాల బకాయిలు చెల్లించాలని మలికిపురం ఎంవిఎన్, జెఎస్, ఆర్‌విఆర్. డిగ్రీ కళాశాల అధ్యాపకులు 50 రోజులు నుంచి రోడ్డున పడి దీక్షలు చేస్తున్న.. యాజమాన్యం స్పందించక పోవడంతో.. ఇక చేసేది ఏమీ లేక.. బతుకా... పోరాటమా అని నవంబర్ 1వ తేదీ నుంచి నిరవధిక నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు.

దుస్థితికి చేరుకున్న విద్యా సంస్థ!

ఎందరో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన ఆ విద్యాలయం.. నేడు సమస్యలకు నిలయమయ్యింది. అంతర్వేదిపాలెం ఫిర్యా డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తోన్న విద్యా సంస్థలు నేడు విద్యార్థులకు పాఠాలు చెప్పే గురువులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో ఉంది. జీతాలు కోసం జీవన పోరాటం చేస్తున్న అధ్యాపకులు 50 రోజులుగా ఉద్యమం చేస్తుంటే పిల్లలకు సిలబస్ పూర్తికాక వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థుల ద్వారా రాబట్టిన బిల్డింగ్ ఫండ్, దాతలు ఇచ్చిన విరాళాలు, నాక్ గుర్తింపు, ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఈ విద్యా సంస్థలు ఎంతో అభివృద్ధి చెందాయి. ఇక్కడ విద్యాభ్యాసం చేసిన ఎందరో దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. తాజాగా పాలకవర్గం, దాతల కుటంబాల మధ్య తలెత్తిన వివాదం, నిధుల దుర్వినియోగం, బైలాకు విరుద్ధంగా ఉన్న పాలకవర్గం నిర్ణయాలతో తలెత్తిన వివాదం చినికిచినికి గాలివానలా మారి నేడు విద్యా సంస్థల నిర్వహణపై భారం పడింది.

ప్రభుత్వంకు కాకుండా ప్రయివేట్‌గా నిర్వహిస్తే పాలకవర్గం మార్చాలి. మారిస్తే తప్పకుండా అంతకుముందు జరిగిన లావాదేవీలు అప్పగించాలనే ఉద్దేశంతో కోర్టులను ఆశ్రయించడం మొదల పెట్టింది యాజమాన్యం. ఆ కోణంలోనే కళాశాల నిర్వహణను భారంగా చూపించాలనే దురుద్దేశంతో కొంతమంది విద్యార్థులకు, కొన్ని సంఘాలకు సొమ్ములు ఇచ్చి కళాశాల తీసుకోమని ప్రభుత్వానికి లేఖ ఇచ్చారు. అందుకే ప్రభుత్వం ఫీజులు వసూలు చేయించాలని కోరితే వసూలు చేసుకోవాలని యాజమాన్యంకి ఆదేశాలు దక్కాయి. దీంతో అక్కడ నడిచేది కార్పొరేట్ చదువు. ఫీజు ప్రభుత్వ ఫీజు. జీతాలు ఇవ్వలేం అనే కృత్రిమ సమస్య సృష్టించారు. ఇది ఇలా ఉంటే అక్కడ మొత్తం తీరుపై, అవినీతి ఆరోపణలపై ఇటీవల అధికారులకు విచారణ ఆదేశించారు. పది రోజుల్లో విచారణను పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని కోరింది. అందులో ఒక సభ్యుడు, ఇక్కడే పని చేసిన మాజీ ప్రిన్సిపల్ కు స్నేహితుడు కావడం.. ఆ మాజీ ప్రిన్సిపల్ యాజమాన్యంకి మద్దతుగా ఉండటంతో ఆ కమిటీ కాస్త కొంచెం లేట్ చేయడం ఈలోపు మూడ్రోజుల్లోనే యాజమాన్యం కమిటీపై స్టే తెచ్చుకుంది అంటే వారికి ఎంత భయం ఉందో తెలుస్తుంది.

తమకు బకాయి జీతాలను అందజేసి.. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మలికిపురం ఎంవిఎన్, జెఎస్, ఆర్‌విఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు చేస్తున్న దీక్ష బుధవారం 49వ రోజుకి చేరుకుంది. మొదటి రోజు నుంచి వాళ్ళ దీక్షలకు ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, విశ్రాంత అధికారులు, ప్రజా సంఘాలు మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. తమకు తరగతులు జరగడం లేదని, ఈ సమయంలో పరీక్షలు కొన్ని రోజులు వాయిదా వేయాలని కొందరు విద్యార్థులు పలువురు యూనివర్సిటీ, రాష్ట్ర ఉన్నత అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. దీంతో విచారణ కు వస్తున్న ప్రతి ఒక్కరూ లోపల ఉన్న కళాశాల యాజమాన్యంతో మాట్లాడి వెళ్లిపోతున్నారు. అసలు దీనికి కారణమైన బయట దీక్షలు చేస్తున్న అధ్యాపకులు దగ్గర కి వెళ్లి వాళ్ళ సమస్యలను అడిగి తీసుకునే ప్రయత్నం ఎవరు చేయకపోవడంపై విమర్శలు తలెత్తుతున్నాయి. విద్యార్థులను వ్యక్తిగతంగా కాకుండా యాజమాన్యం, ప్రిన్సిపల్ సమక్షంలో అడుగుతున్నారు. వాళ్లు బయపడి తరగతులు బాగానే జరుగుతున్నాయని సమాధానం ఇస్తున్నారు. స్కూల్, జూనియర్ కళాశాలలో చెప్పే వారిని తీసుకొని వచ్చి డిగ్రీ విద్యార్థులకు కాపలా పెట్టి సిలబస్ అయ్యిందని చెప్పించడం సిగ్గు చేటని విద్యా విశ్లేషకులు వాపోతున్నారు. అధికారులు అసలు సమస్య ఎక్కడ ప్రారంభం అయ్యిందో అది తెలుసు కోకుండా యాజమాన్యం వైపు పక్షపాతం చూపుతున్నారని మాజీ ఎంఎల్‌ఎ రాపాక వర ప్రసాద రావు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, పలువురు అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం

ఇప్పుడు యాజమాన్యం మొండి వైఖరి కారణంగా గత 50 రోజులు నుంచి సక్రమ అధ్యాపకులు లేని కారణం ఒక ఎత్తు అయితే.. మరో వైపు సెకండ్ సెమిస్టరు పరీక్షలు జులై 1 వరకు థియరీ పరీక్షలు, జులై 10 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరిగాయి. థర్డ్ సెమిస్టరు అకడమిక్ క్యాలెండరు జులై 1 నుంచి తరగతులు ప్రారంభం అని ఇవ్వడం వెనుక అర్థం ఏమిటి? తద్వారా మేం 10 రోజులు వర్కింగ్ డేస్ కోల్పోయారు.

పాలకవర్గంను రద్దు చేయాలని డిమాండ్

విద్యాసంస్థల ప్రస్తుత పాలకవర్గాన్ని రద్దు చేయాలని దాతలు, వ్యవస్థాపక కుటుంబాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. బైలాకు విరుద్ధంగా ప్రస్తుత పాలకవర్గం కొనసాగుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థను ప్రభుత్వపరం చేయాలంటే 2.3 మెజారిటీతో ఆమోదం పొందాలి, అనంతరం పాలకవర్గం ఏకగ్రీవంగా లేఖ రాయాలి. కాని అలా జరగలేదని, బైలాకు విరుద్ధంగా పూర్తిస్థాయి కమిటీ లేని పాలక వర్గాన్ని రద్దు చేయాలని కోరుతున్నారు. జీతాలు కోసం దీక్షలు చేస్తున్న అధ్యాపకులకు యాజమాన్యం ఇటీవల షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

మహిళలకు స్వయం ఉపాధి : మంత్రి సుభాష్

సభలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

134 మంది వితంతువులకు స్వయం ఉపాధి కల్పించి ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి చిన్న పరిశ్రమల నుంచి, భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేందుకు ఏర్పాట్లు చేశామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. బుధవారం స్థానిక లయన్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా 134 మంది వితంతులను గుర్తించి, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు స్థాపించుటకు అవగాహన, రిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ధులు బ్యాంకు ద్వారా రుణం, ౧గిలిన భాగం తాను వ్యక్తిగతంగా వేసుకుంటానని, అవసరమైతే దాతల సహకారం తీసుకుంటామని వివరించారు. ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణం కోసం రామచంద్రపురం దగ్గరలో 5 ఎకరాల స్థలం గుర్తించి రెవెన్యూ అధికారుల ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా అభివృద్ధి ధ్యేయంగా, మహిళల స్వయం ఉపాధి కోసం సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారం, ప్రోత్సాహం ఉందన్నారు. 10 మంది మహిళా సభ్యులను గ్రూపుగా ఏర్పాటు చేసి, గ్రూపు పర్యవేక్షణ కోసం ఒక ఇన్చార్జిని నియమిస్తామన్నారు. చిన్న తరహా పరిశ్రమలపై అవగాహన కల్పించేందుకు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన, వారి అవసరాలు తీరడంతో పాటు స్వశక్తితో ఎదుగుతారన్నారు. రూ.లక్ష నుంచి రూ.పది లక్షల వరకు పరిశ్రమల ఆధారంగా రుణాల మంజూరుకు కృషి చేస్తామన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి కోసం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎంఇజిపి పథకం ద్వారా ఎనిమిదవ తరగతి పాస్ అయితే రూ.50 లక్షల వరకు రుణం మంజూరు చేస్తుంన్నారు. అందులో 35 శాతం అంటే 18 లక్షలు సబ్సిడీగా ఉంటుందన్నారు. ఎనిమిదవ తరగతి లోపు చదువుకున్న వారికి రూ.10 లక్షల వరకు రుణం మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి చంద్రశేఖర రావు, చిర్రా రాజకుమార్, బత్తుల విజయ్ కుమార్, సుందరపల్లి జానకిరామ్, సయ్యద్ చాన్ బాబు, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీపం-2 పథకం అమలుకు శ్రీకారం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా దీపం-2 పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఆర్‌డిఒలు, తహశీల్దార్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల పంపిణీ దీపం-2 పథకం అమలు చేయాలని, దీపావళి సందర్భంగా ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు. జిల్లాలో గల గ్యాస్ కంపెనీల వద్ద బుకింగ్స్ ప్రారంభం అయినట్లు తెలిపారు. జెసి టి.నిషాంతి మాట్లాడుతూ మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు మార్చి 31, 2025 తేదీ వరకు, రెండవ గ్యాస్ సిలిండరు 31 జూలై 2025, వరకు మూడోవ వంటగ్యాస్ సిలిండర్‌కు 30 నవంబరు 2025 తేదీ వరకు బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ సమయాలలో సిలిండర్ డెలివరీ ఎప్పుడైనా పొందవచ్చునని ఆమె తెలిపారు.

పిల్లలకు మందుల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఎపి స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక హరి మనోవికాస కేంద్రంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా హరి మనోవికాస కేంద్రం డైరెక్టర్ ఎస్.రాజకుమార్ మాట్లాడుతూ వికలాంగ పిల్లల కోసం మెడికల్ క్యాంపులు నిర్వహించడం చాలా అవసరమని, ఆరోగ్యంవంతంగా ఉండడానికి ఇవి దోహదపడతాయని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో ఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టరు పి.గీతిక పర్యవేక్షణలో డాక్టర్ స్వర్ణకమల, వివిఎస్.పద్మారాణి, యుఎల్.దేవకుమార్, సిహెచ్.మీనాక్షి, ఎం.నీలిమ, ప్యానల్ అడ్వకేట్ వికేస్ భాస్కర శాస్త్రి, పారా లీగల్ వాలంటీర్ పి.ఆనంద్, పాఠశాల సిబ్బంది పి.లోకేష్, వి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను అరికట్టాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం లోని అనేక గ్రామాల్లో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులను వెంటనే కట్టడి చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ మేడిశెట్టి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బెల్ట్ షాపులు కుదరదని, అధిక ధరలపై కఠిన ఆంక్షలు పెట్టినప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆయన తెలిపారు. లైసెన్స్ షాపు పేరు చెప్పి కొందరు రూ.రెండేసి లక్షలు తీసుకుని తమ వ్యక్తిగత స్వార్థం కోసం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో బడి, గుడి, జనవాసాలు అనే తేడా లేకుండా షాపులను ఏర్పాటు చేశారని తెలిపారు.

కార్టూ'నిజం'



సాయిబాబా ఆశయాలను కొనసాగించాలి

ప్రొఫెసర్ సాయిబాబా కు నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అయినవిల్లి

మానవహక్కుల పరిరక్షణ కోసం, ఆదివాసీల సంక్షేమం పోరాటం చేసి అశువులు బాసిన ప్రొఫెసర్ జి.నాగ సాయిబాబా అమరుడని ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ పేర్కొన్నారు. కె.జగన్నాథపురంలో గంగుమళ్ల శ్రీనివాస్ నివాసం వద్ద బుధవారం సిపిఐ నాయకులు కొప్పుల సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన సాయిబాబా సంస్మరణ సభలో ప్రొఫెసర్ జి.లక్ష్మణ్, సాయిబాబా సోదరుడు ప్రొఫెసర్ జి.రామ్ దేవ్ ప్రసంగించారు. సాయిబాబాను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు టార్గెట్ చేసి, చేయని నేరానికి ఉపా వంటి చట్టాల చట్రంలో బిగించి నాగపూర్ సెంట్రల్ జైల్లో 10 సంవత్సరాలు ఉంచడం అన్యాయమన్నారు. ఈ విషయమై విశ్వవ్యాప్తంగా తీవ్ర నిరసనలను ఎదుర్కొన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేసినా, ఆయన నిర్దోషిగా బయటపడ్డారన్నారు. కానీ ఏడు నెలలకే అనారోగ్యంతో అశువులు బాయటం బాధాకరం అన్నారు. 90 శాతం అంగవైకల్యం కలిగి చేయని నేరానికి ఆయన కుటుంబానికి విషాదమే మిగిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు అమలదాసు బాబూరావు, ప్రజా సంఘాల నాయకులు బొంతు రమణ, దళిత సంఘాల నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు, వామపక్షాల నాయకులు మచ్చా నాగయ్య, అధ్యాపకులు గెల్లా వెంటేష్, అయినవిల్లిలంక సర్పంచ్ కుమ్మరి మాధవి రమణ, సిరిపల్లి మాజీ సర్పంచ్ బొక్కా రామచంద్ర రావు, బొంతు రాజేంద్రప్రసాద్, సరెళ్ల దాసు, కోటిపల్లి సద్గురు ప్రసాద్, దాకారపు సత్యనారాయణ, గోకరకొండ గంగాచలం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలి

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎంపీ, ఎంఎల్‌ఎలు

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్రం నిధులతో అమలయ్యే సంక్షేమ పథకాల ఫలాల లబ్ధిని అర్హులైన లబ్ధిదారులందరికీ అందించాలని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ కోనసీమ జిల్లా అభివృద్ధి సమన్వయ, జిల్లా పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అందిస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రగతిని సమీక్షించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ట్రాన్స్‌కో విద్యా శాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మహిళా శిశు సంక్షేమ శాఖ, క్రీడా ప్రాధికార సంస్థ, జల జీవన్ మిషన్, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, వైద్య ఆరోగ్యశాఖ తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. వైద్య ఆరోగ్య సేవలు కింద కేంద ప్రభుత్వ పథకాలు జిల్లాలో అమలు పురోగతిని జిల్లా వైద్య శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏవైనా పెండింగ్ పనులుంటే వెంటనే పూర్తి చేయాలన్నారు, పథకాల అమలకు సంబంధించిన గ్యాప్లను పూరించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని విజయవంతం చేస్తూ పథక ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రజా ప్రతినిధులు సూచనలు పరిగణనలో తీసుకునేందుకు చర్యలు తీసకోవాలన్నారు. జిల్లాలో క్రీడలకు చాలా ప్రాముఖ్యత ఉందని ఆ దిశగా జిఎంసి బాలయోగి స్టేడియాన్ని రూ.42 కోట్ల అంచనా వ్యయంతో అభివద్ధి చేసేందుకు సమగ్ర నివేదికను రూపొందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెడుతున్న ప్రతి పైసా లక్షిత నిరుపేదలకు చేరాలన్నారు. అత్యంత పారదర్శకంగా పథకాలు అమలు కావాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా అత్యంత వెనుకబాటులో ఉన్న వర్గాల వారికి వివిధ పథకాలతో ద్వారా పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరాలని ఆయన సూచించారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఎదగాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపన తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వివిధ వర్గాల వారి జీవన ప్రమాణాలు జీవనోపాదులను మెరుగు పరచాలన్నారు. ప్రాథమిక వైద్యం ప్రతి ఒక్కరికి అందాలని అభివద్ధి పనులు, ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని సష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మరియు దిశా కమిటీ కార్యదర్శి ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ పిహెచ్‌సి స్థాయిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీల సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాల అమల్లో లోపాలను తెలుసుకొని, పర్యవేక్షించడంతోపాటుగా తక్షణం సరిచేసేందుకు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ దిశ కమిటీ సమావేశం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఎంఎల్‌సిలు కె.సూర్యనారాయణ రావు, తోట త్రిమూర్తులు, ఎంఎల్‌ఎలు అయితాబత్తుల ఆనందరావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, దాట్ల బుచ్చిరాజు, గిడ్డి సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ వి.వేణు గోపాలరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, జెడ్‌పి సిఇఒ లక్ష్మీనారాయణ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య భద్రతకు బీమా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ఉన్న 55 సంక్షేమ వసతి గృహాలు జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్స్యూరెన్స్ సదుపాయం కల్పనకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో గోదావరి భవన్‌లో ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు మరియు నెట్వర్క్ ఆసుపత్రి యజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. విధివి ధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో, జూనియర్ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు అనారోగ్యం పాలైన సందర్భంలో నర్సులు ప్రాథమిక చికిత్సలు నిర్వహించి వారి తల్లి దండ్రులకు అప్పగిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఆర్థిక స్తోమత దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల వివరాలను నెట్వర్క్ ఆసుపత్రులకు మ్యాపింగ్ చేస్తూ వారి డేటాను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామన్నారు. వీరి డేటా ఆధారంగా ఆసుపత్రి యాజమాన్యం వారికి నిర్వహించిన చికిత్సలకు సంబంధించిన బిల్లులను ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించే విధానాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ అధికారి శ్రీనివాసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, డిసిహెచ్‌ఎస్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి


పొలం బడిలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి విజయ్‌కుమార్

ప్రజాశక్తి - అంబాజీపేట

వ్యవసాయ పౌరసరఫరాల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖాధికారి సిహెచ్ డి.విజయ్ కుమార్ అన్నారు. పుల్లేటికుర్రు, కె.పెదపూడి పంచాయతీ కార్యాలయాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో రైతులు వారికి అనుకూలమైన మిల్లులకు ధాన్యం అమ్ము కునే వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జల్లి బాలరాజు, ఉప సర్పంచ్ బీర వీరాస్వామి, ఎఇఒ బాబేజ్, విహెచ్‌ఎ మణికుమారి పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు

ఘనంగా ఐక్యతా దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి యూనిట్ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల చేత కళాశాల ప్రిన్సిపల్ కె.మనోహర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్.నరసింహారావు, కళాశాల ఎఒ కరాటం ప్రవీణ్, కె.శ్రావణ్ దిలీప్, యాలంగి వరప్రసాద్, చోడే జాన్‌పాల్, బి.శ్రీనివాస్, కె.హేమ విజిత, సూర్య కుమారి, శ్రీలక్ష్మీ వాణి, స్నేహిత, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హైవే కమిటీ సభ్యునిగా ఎంపీ బోస్

ప్రజాశక్తి-రామచంద్రపురం

నేషనల్ హైవే కన్సల్టింగ్ కమిటీ సభ్యునిగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. లోక్ సభ నుంచి వైఎస్ అవినాష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు నుంచి బోస్‌ను కమిటిలోకి తీసుకున్నారు. ఎంపీ బోస్‌కు పలువురు నాయకులు, అభినందనలు తెలిపారు.

అందరికీ పనులు కల్పించాలి

గ్రామ సభలో మాట్లాడుతున్న ఎపిఒ రవి కిరణ్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పనులు కల్పించాలని గ్రామ సర్పంచులు ఆచంట సత్యనారాయణ , దాయం కావేరి శేఖర్ బాబులు అన్నారు. బుధవారం కోరిమిల్లి, కాలేరు గ్రామపంచాయతీల కార్యాలయాల వద్ద గ్రామ సర్పంచులు అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ రవి కిరణ్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనుల ప్రణాళికను గ్రామ సభల్లో చదివి వినిపించారు. గ్రామ పరిధిలో చేపట్టబోయే మొక్కల పెంపకం, పంట కాలువలు, బోదెలు, చెరువులు, మట్టి రోడ్లు, తదితర వాటికి సంబంధించి కోరిమిల్లిలో రూ.58 లక్షల అంచనా వ్యయంతో 40 పనులు, కాలేరులో రూ.45 లక్షలతో 48 పనులు గుర్తించినట్లు ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లు సుంకర సుబ్బారావు, కొత్తపల్లి క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, దాయ్యం కావేరి శేఖర్ బాబు, వల్లూరి కాశీ విశ్వనాథం, పెయ్యల యాకోబు, గ్రామ కార్యదర్శులు కామేశ్వరరావు, యు.సుప్రియ, జెఇ రంజిత్ సింగ్, టిఎటి లోవరాజు, ఫీల్డ్‌అసిస్టెంట్లు సుంకర సుబ్బారావు, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

అనుమతుల్లేని బాణసంచాపై చర్యలు

ప్రజాశక్తి-రావులపాలెం

అనుమతులు లేకుండా దీపావళి బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని రావులపాలెం టౌన్ సిఐ శేఖర్ బాబు అన్నారు. బుధవారం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో సిఐ మాట్లాడుతూ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 33 షాపులు, గోపాలపురంలో 2 షాపులు, పొడగట్లపల్లిలో 1, దేవరపల్లిలో 1, ఈతకోటలో ఒక షాపులో మందుగుండు సామగ్రి అమ్మకాలకు అనుమతులకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆయా షాపులు నిర్వహించుకునే ప్రదేశాలను రెవిన్యూ, ఫైర్, పోలీసు త్రీమేన్ కమిటీ పరిశీలించి రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి నివేదించినట్లు తెలిపారు. షాపు యజమానులు జన సంచారం లేని చోట, ఖాళీ ప్రదేశంలో విక్రయించుకోవాలన్నారు.

నేరాలు ఘోరాలు

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామ శివారు పుష్కర కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభించింది. విఆర్ఒ పేరూరి సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాలువలో ఉన్న మృతదేహాన్ని వెలికి తీసినట్లు ఎస్ఐ శివనాగు తెలిపారు. మురారి చుట్టుపక్కల ప్రాంతాల్లో మతిస్థిమితం లేకుండా తిరిగే వ్యక్తి మృతదేహంగా గుర్తించినట్లు తెలిపారు. సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగివుంటుందని, మృతదేహంపై నాచురంగు లోయరు, సిమెంటు రంగు బనియన్, ఎరుపు నీలం రంగు జబ్బల బనియన్, మెడలో నలుపు రంగు తాడు, కుడి చేతికి తెలుపు రంగు తాడు ఉండి, కుడి చేతి పై శ్రీరామ్ అను పచ్చబొట్టు ఉండి కుడి చేయి దండపై పులిబొమ్మ ఉందన్నారు. విఆర్ఒ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆలయ ప్రాంగణంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద బుధవారం ఒక వ్యక్తి మృతి చెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో తిరుగుతున్న అంగర గ్రామానికి చెందిన ముద్రగడ చంద్రశేఖర్ (35)గా గుర్తించారు. అతని బంధువులకు సమాచారం అందజేయగా వారు మృతదేహాన్ని తీసుకు వెళ్లారని ద్రాక్షారామం ఎస్ఐ ఎం.లక్ష్మణ్ విలేకరులకు తెలిపారు.

వ్యక్తి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కోరుమిల్లి గ్రామానికి చెందిన ఖండవల్లి కాశీ విశ్వనాథం(67) ఈ నెల 28న కోరుమిల్లి ప్రధాన పంట కాలువలోకి స్నానానికి దిగగా ప్రమాదవశాత్తు కాలుజారి గల్లంతయ్యాడు. బుధవారం గ్రామంలోని లాకుల వద్ద ఆయన మృతదేహం లభ్యమయింది. ఆయన భార్య సూర్య నాగమణి ఫిర్యాదు మేరకు అంగర ఎస్ఐ డి.రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

70 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని రాచపల్లి గ్రామ శివారున 70 లీటర్లు సారా అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం తెలిపారు. చట్టానికి వ్యతిరేకంగా పాల్పడే వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు.

మద్యం షాపులో చోరీ

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం మద్యం షాపులో గుర్తు తెలియని వ్యక్తులు సుమారు రూ.43 వేల విలువగల నగదు, మద్యం చోరీ చేశారని ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. దుండగులు తాళాలు బద్దలగొట్టి షాపులోకి చొరబడ్డారు. ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. షాపు యజమాని, సూపర్‌వైజర్‌తో కలిసి వివరాలు సేకరించారు. 21 మద్యం ఫుల్ బాటిల్స్, రూ.15,600 నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. షాపు సూపర్‌వైజర్ అడప ప్రకాశరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

వ్యక్తిపై నీటి పిల్లి దాడి

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలో బుధవారం అనూహ్య సంఘటన సంభవించింది. పెద్ద కాలువ వద్దకు స్నానం చేయడానికి వెళ్లిన అయ్యప్ప మాలధారణలో ఉన్న పి.విజయ్ కుమార్‌పై నీటి పిల్లి దాడి చేసి గాయపరిచినట్లు ఆయన తెలిపారు. దీనితో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. విజయ్ కుమార్‌ను వెంటనే స్థానిక సిహెచ్‌సికి తరలించి వైద్యం అందించారు. ఈ అంశంపై ఆలమూరు వెటర్నరీ ఎడి డాక్టర్ ఎల్.అనిత స్పందిస్తూ సాధారణంగా నీటి పిల్లులు మన వైపు కనబడవన్నారు. ఈ మధ్య గోదావరిలో నీటి పిల్లులు కనపడుతున్నాయన్నారు. సాధారనంగా ఇవి మనుషులపై దాడి చేయవని, పిల్లలను పెట్టే సమయంలో భయభ్రాంతులకు గురై దాడి చేసే అవకాశం ఉందని తెలిపారు. ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు.

నగరంలో టిడిపి సభ్యత్వ నమోదు

టిడిపి సభ్యత్వంతో భరోసా

ప్రజాశక్తి-మామిడికుదురు

టిడిపి సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని జెడ్‌పి మాజీ చైర్మన్ నామన రాంబాబు అన్నారు. నగరంలో బుధవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు జాలెం సుబ్బారావు ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వర్దినేని బాబ్జి, నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి, ముఖరం, రాష్ట్ర వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి బోణం బాబు, చుట్టుగుళ్ల కిషోర్, గుబ్బల నరసింహశెట్టి, మొల్లేటి పార్వతి, కోళ్ల సురేష్ బాబు, రాయుడు శ్రీనివాస్, బొంతు శ్రీనివాస్ జాలెం ప్రసాద్, వానరాశి రాజబాబు పాల్గొన్నారు.

ఘనంగా అశోక్‌కుమార్ పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి-ఐ.పోలవరం

పివి.రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, జెఎసి వర్కింగ్ ప్రెసిడెంట్ పండు అశోక్ కుమార్ పుట్టినరోజు వేడుకలు బుధవారం పాతఇంజరంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పాతఇంజరం -ఎదుర్లంక వారధి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అశోక్ కుమార్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టా గగన వీరుడు, రేవు శ్రీను, పండు విజయ్ కుమార్, పండు మురళి, పచ్చిమాల విజయ్ కుమార్, వడ్డి ఏడుకొండలు, రేవు రెడ్డిబాబు పాల్గొన్నారు.

ఎంపిడిఒ జాన్ లింకన్ సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి-ఆలమూరు

ఎంపిడిఒ జాన్ లింకన్‌ను సత్కరిస్తున్న ఎంఎల్ఎ

ఆలమూరు ఎంపిడిఒగా జాన్ లింకన్ సేవలు ఎనలేనివని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని కొత్తూరు సెంటర్‌లోని ఫంక్షన్ హాల్లో స్థానిక ఎంపిడిఒ కె.జాన్ లింకన్ ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమాన్ని మండల పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి పి.రాజబాబు, మాజీమంత్రి కేఎస్ జవహర్, మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ శ్రీకృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బండారు మాట్లాడుతూ లింకన్ అంకితభావంతో పనిచేస్తూ పలువురు మెప్పు పొందారన్నారు. గత 20 ఏళ్లుగా వివిధ శాఖలలో ఆయన విధులు నిర్వహించారని, ఐఎఎస్ కోచింగ్ సెంటర్ కూడా నడిపారన్నారు. అనంతరం జాన్ లింకన్ దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసం సభలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ చిన్నారావు

భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను రైతులంతా వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అన్నారు అంగర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామ సభలో తహశీల్దార్ పి.చిన్నారావు పాల్గొని మాట్లాడారు. రీ సర్వేలో పొరపాట్లను సరిదిద్దేందుకే గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, పుచ్చల శ్రీనివాస్, ఎంపిటిసి అడ్డాల శ్రీనివాస్, కార్యదర్శి ఆర్ఎంవివిఎన్.ఈశ్వరరావు, గ్రామ విఆర్ఒలు పి.సత్యనారాయణమూర్తి, గుమ్మడి సీతామహాలక్ష్మి, రెవెన్యూ అధికారులు, విఆర్ఒలు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాలతో గిట్టుబాటు ధర

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సభలో మాట్లాడుతున్న ఆనంద్ సాగర్

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడానికే రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు అని రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ మోకా ఆనంద్ సాగర్ పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో బుధవారం ధాన్యం కొనుగోలు సిబ్బంది శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఆనంద్ సాగర్ మాట్లాడారు. రైతులు దళారుల చేతులలో మోసపోకుండా, గిట్టుబాటు ధర కల్పించి రైతులకు అండగా ఉండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎం బాల సరస్వతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రైతు సేవ కేంద్రాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహింస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు, జిల్లా సహాయ మేనేజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటం ఆవిష్కరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ తదితరులు

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ నాయుడు, వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, విప్ సాయి ప్రసాద్, కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మున్సిపల్ అత్యవసర సమావేశంలో రూ.4 కోట్ల పనులను నిలిపివేస్తూ తీర్మానాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో ఆమోదం పొందిన పనులను నిలిపివేస్తూ సభ తీర్మానించింది. రామచంద్రపురం పురపాలక సంఘానికి కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పురస్కారం ప్రకటించిందని కమిషనర్ వి.ఐ.నాయుడు తెలిపారు.

జాతీయ స్థాయి బ్యాడ్మింటన్‌కు అభిషేక్

ప్రజాశక్తి-రామచంద్రపురం

జాతీయ స్థాయి బ్యాడ్మింటన్‌కు ఎంపికైన అభిషేక్

మోడరన్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి బోను అభిషేక్ బ్యాడ్మింటన్ టీమ్ విన్నర్‌గా వ్యక్తిగత విభాగంలో స్టేట్ లెవెల్‌లో రన్నర్‌గా నిలిచి సత్తా చాటినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జివి.రావు తెలిపారు. అభిషేక్ నవంబర్ 17 నుండి మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా అభిషేక్ మెరుగ్గా రాణించాలని రావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభిషేక్‌ను అకడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, హెచ్ఎం ఎం.చిట్టిబాబు, మోడరన్ స్టాఫ్ అభినందించారు.

హుండీలు లెక్కిస్తున్న సిబ్బంది

బాల బాలాజీ ఆదాయం రూ.35.52 లక్షలు

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానానికి 98 రోజులకు హుండీల ఆదాయం రూ.35 లక్షల 52 వేల ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. ఇఒ రాగోలు శ్రీనివాస్ పర్యవేక్షణలో బుధవారం జరిగిన ఈ లెక్కింపులో హుండీల ఆదాయం రూ.35 లక్షల 622 రాగా, అన్నప్రసాద హుండీల ద్వారా రూ.52,096 ఆదాయం సమకూరిందన్నారు. ఎనిమిది గ్రాముల బంగారం రాగా 120 గ్రాముల వెండి వచ్చిందన్నారు.

అధ్యాపకులపై నిరంకుశ వైఖరి విడనాడాలి

ప్రజాశక్తి-రాజోలు

మలికిపురం ఎంవిఎన్ జెఎస్, ఆర్‌విఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తమ పెండింగ్ జీతాలు చెల్లించాలని చేస్తున్న నిరసన దీక్షలు బుధవారం 50వ రోజుకు చేరాయి. జీతాలు చెల్లించి సానుకూలంగా సమస్యను పరిష్కరించి అధ్యాపకులను లోపలకి తీసుకొని వెళ్లి విద్యార్థుల భవిష్యత్తును కాపాడవలసిన కాలేజీ సెక్రటరీ కరస్పాండెంట్ ఎంవి. సత్యనారాయణ మూర్తి అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం శోచనీయమని, అధ్యాపకులపై నిరంకుశ వైఖరిని వీడనాడాలని స్థానిక నాయకులు, పెద్దలు పేర్కొన్నార ం.మొదట్లోనే అధ్యాపకులతో సంప్రదింపులు చేసి చిన్నగా పరిష్కారం చేయవలసిన విషయాన్ని ఇంత పెద్ద స్థాయికి సాగదీయడం వెనుక కరస్పాండెంట్ కుట్ర దాగి ఉందనాన్రు. అధ్యాపకులకు సిపిఎం నాయుకులు సిహెచ్.సూర్యప్రకాశరావు, ఆర్.రాజు, నల్లి శివకుమార్, బిఎస్‌పి నాయకులు జాన్ మోషే మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి అధ్యాపకులు యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధ: అయినట్లు అధ్యాపకుల సంఘం నాయకులు తెలిపారు.

జనరిక్ షాపులను అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ధర్నా నిర్వహిస్తున్న పార్టీ సభ్యులు

ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ ప్రయోజన ఔట్లెట్ జనరిక్ మందుల షాపులను ప్రజలకు చేరువ చేయాలనీ, బ్రాండ్ పేరుతో కార్పొరేట్ ఫార్మాసిటికల్ కంపెనీల దోపిడీని అరికట్టాలని ఆర్‌సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.నాగమణి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ ప్రయోజన ద్వారా దేశంలో 12,500 అవుట్లెట్లను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసినప్పటికీ జనరిక్ మందులు కొనుగోలు చేయడంలో ప్రజలు, వినియోగదారులు పూర్తిస్థాయిలో సఫలం కాలేక పోతున్నారన్నారు. బడుగు బలహీన సామాన్య ప్రజలకు ఈ స్కీము అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, అరుణ కుమారి, పార్వతి, పుష్ప, అనంతలక్ష్మి, జిత్తుగ అనంతలక్ష్మి, గుణవర్ధనమ్మ పాల్గొన్నారు.

శ్రీనివాస కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కాట్రేనికోన

ప్రతిభ కనబరిచిన శ్రీనివాసా కళాశాల విద్యార్థులు

చెయ్యేరు శ్రీనివాసా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఇటీవల రామచంద్రపురం విఎస్ఎం కళాశాలలో నిర్వహించిన మార్చ్-2024 ఎఆర్‌సిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వివిధ విభగాల్లో ప్రథములుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ, ఇటీవల విఎస్ఎం కళాశాలలో నిర్వహించిన మార్చ్-2024 ప్రతిభాన్వేషణ పోటీలైన ప్రాజెక్ట్ ఎక్స్పో, టెక్నికల్ క్విజ్, రోబో రేస్, మోడల్ మేకింగ్, కనస్ట్రక్షన్ విత్ కార్డ్స్ వంటి విభాగములు, ట్రెజర్ హంట్ యూస్ లెస్ టు యూజ్ వంటి పవర్ పాయింట్ ప్రజంటేషన్ విభాగములలో విశేష ప్రావీణ్యము కనబరిచారని తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డివిఎస్ఎస్ వర్మ, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీప్, సివిల్ విభాగాధిపతి ఎస్.చక్రవర్తి కళాశాల విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.జయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

హాస్టల్ విద్యార్థులతో వైద్యులు శ్రీనివాసరావు

ఎపి వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగుల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పినపళ్ల పశు వైద్యాధికారి డాక్టర్ ఈదల శ్రీనివాసరావు ద్వితీయ కుమార్తె గాయత్రీ వివేక్ యుఎస్‌లోని అట్లాంటాలో నివాసం ఉంటారు. ఆమె 25వ పుట్టినరోజు సందర్భంగా ఈదల శ్రీనివాసరావు ఆలమూరులోని సమీకృత బాలుర వసతి గృహ విద్యార్థుల సమక్షంలో తమ ఇంటి వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు దుప్పట్లను అందజేశారు. హాస్టల్ విద్యార్థులు ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈదల శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సోమేశ్వరాలయంలో మంత్రి సుభాష్ పూజలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి సుభాష్

ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం కోటిపల్లి శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు పురోహితులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఇక్కడ గల ఛాయా సోమేశ్వర స్వామిని, రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజల ఆరోగ్యం పట్ల తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, దానిలో భాగంగానే జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు తాము కృషి చేస్తున్నామని సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జిజిహెచ్‌ను ఆయన బుధవారం సందర్శించారు. రోగులు, వారి సహాయకుతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించారు. ఇక్కడ కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని ప్రజలు విశ్వసిస్తారన్నారు. దాని అనుగుణంగానే రాజమండ్రి చుట్టు పక్కల ప్రాంతాల నుంచి నిత్యం వేల సంఖ్యలో వైద్యం కోసం ఈ ఆసుపత్రికి వస్తుంటారని అన్నారు. సర్వర్ లోపం కారణంగా ఒపిలో కొద్దిగా జాప్యం జరుగుతోందని, దానిని కూడా సరి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సర్వర్ పని చేయని పక్షంలో మాన్యువల్‌గా ఒపి ఇస్తున్నారన్నారు. ఆరోగ్యకర రాజమండ్రిలో భాగంగా మొదటి అడుగుగా నగరంలోని డ్రెయినేజీ వ్యవస్థను ప్రక్షాళన చేశామన్నారు. ప్రజలకు అత్యవసరమైన వైద్యంపై దృష్టి పెట్టామన్నారు. ఆసుపత్రి స్కానింగ్ మెషిన్లను కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉమెన్ క్రికెట్ సెలక్షన్స్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనివర్సిటీ ఉమెన్ క్రికెట్ టీమ్ సెలక్షన్స్‌ను రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. బుధవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ పోటీలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల నుండి మహిళ క్రికెట్ క్రీడాకారులు హాజరయ్యారు. ప్రతిభ కనపరచిన 15 మంది విద్యార్థులను విశ్వవిద్యాలయ జట్టుగా ఎంపిక చేసి నవంబర్ 15 నుంచి మైసూర్‌లో జరిగే సౌత్ జోన్ పోటీలకు పంపిస్తామని స్పోర్ట్స్ బోర్డ్ ఇన్‌ఛార్జి సెక్రటరీ, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్‌పి.వీరయ్యగౌడ్ , ఆర్గనైజింగ్ చైర్మన్, ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ విఎస్.దేవానంద్, అబ్జర్వర్ డాక్టర్ సెలున్‌రోజ్, సెలక్షన్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

మహిళల అకృత్యాలను అరికట్టడంలో విఫలం

ప్రజాశక్తి - దేవరపల్లి

దేశంలో మహిళలకు రక్షణ కరువైందని, వారిపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఐఎఫ్‌టియు నాయకులు రమేష్ అన్నారు. గౌరీపట్నం, కొండ గూడెంలో ఈ మేరకు ఇఫ్టూ ఆధ్వర్యంలో నిరసనలు జరిగాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. పశ్చిమ బెంగాల్, కేరళ, ఉత్తరప్రదేశ్ అయోధ్యలో జరిగిన అత్యాచారాలపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు రక్షణ కరువైందన్నారు. పని ప్రదేశాల్లో లైంగిక హింసను ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలోనూ హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. సమస్యలపై మహిళలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు నాగేశ్వరావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం సెయింట్ పాట్రిక్స్ అకాడమీ స్కూల్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి అంటే వెలుగు అని, జీవితాల్లో వెలుగు నింపుకొని, పదిమందికి పంచాలని, దీపావళి అంటే దీపాలు వెలిగించే పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపల్ బ్రదర్ అను మాథ్యూ, కమ్యూనిటీ లీడర్ బ్రదర్ ఫెలిక్స్ అరుణ్, సాధనాల సత్యనారాయణ, బలువు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

In the Court of the IVth Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 401/2024
Between:
State Bank of India, Sarpavaram Junction Branch, Kakinada, Rep. by its Branch Manager. ...Plaintiff
AND
Komarthi Narayana Rao ...Defendant
To:
Komarthi Narayana Rao, S/o. Kameswara Rao, aged 37 years, D.No. 4-74, Near Panchayat Office, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada Dist.,
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 15-11-2024వ సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9866211196

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
HMOP. NO: 51/ 2023
Between :
మందలపు వినోద్ కుమార్ ...... పిటిషనరు
V/s
మందలపు ఎలియాస్ పంపన కళ్యాణి..రెస్పాండెంటు
To
మందలపు ఎలియాస్ పంపన కళ్యాణి
W/o వినోద్ కుమార్, R/o హుకుంపేట (గ్రామం), మరియు (పోస్టు), రాజమండ్రి రూరల్ (మండలం) తూర్పుగోదావరి (జిల్లా) ఆంధ్రప్రదేశ్.
(రెస్పాండెంటు)
పైన తెలిపిన పిటీషనరు మీ పైన SEC 9 హిందూ వివాహ చట్టం ప్రకారం మిమ్ము కాపురమునకు రమ్మనికోరుచూ దాఖలు చేసుకున్న పై నెంబరు పిటిషన్లో మీరు రెస్పాండెంటు అయివుండి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 15-11-2024 న తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టు వారి అనుమతితో//
అద్దంకి: ఇట్లు
తేది :29-10-2024 పంచాగ్నుల రమేష్
అడ్వకేట్ /అద్దంకి
బాపట్ల జిల్లా.
సెల్ నెం : 99487 88290

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
A.S. No. 104/2023
Between:
Ch.Subba Rao ...Appellant
AND
Association of Promoting Spiritual and Socio Economic Activities and Others ...Respondents
R-4: అనిశెట్టి వెంకటాచలం, S/o. లక్ష్మీ నరసింహమూర్తి, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.
పై నెంబరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 05-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి జె.బి.ఎస్.బాపూజీ
30-10-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
E.A. No. 123/2024
E.P. No. 160/2020
O.S. No. 488/2006
Between:
మల్లిపూడి వెంకటకృష్ణ సుబ్బారావు ...DHr
మరియు
చింతపెంట సావిత్రిదేవి ...JDr
To:
చింతపెంట సావిత్రిదేవి, W/o. వెంకట సుబ్బారావు, డోర్ నెం. 7-2-1, రామారావుపేట, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా.
పై నెంబరు అమలు గ్రంధములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 15-11-2024వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9866211196

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 349/2023
Between:
State Bank of India, R.A.S.M.E.C.C.C. & S.A.R.C., Danavaipeta, Rajahmundry, Rep. by its Manager, S.A.R.C. wing ...Plaintiff
AND
Peddireddi Peddiraju, S/o. Satyanarayana, aged 41 years, H.No. 28/188, Near Daggula Hospital, Penugonda Mandalam, W.G.District, Pin: 534 320. ...Defendant
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 15-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుజాత, అడ్వకేట్
రాజమండ్రి ప్రకాష్‌నగర్, రాజమండ్రి
30-10-24 సెల్:8317648715

In the Court of the Principal Senior Civil Judge, Kakinada
I.A. 358/2024 in O.S. 151/2021
Between:
1. M.Balaji Babu
2. Pasupuleti Prem Kumar ...Petitioners/ Plaintiffs
AND
1. Kosireddy Gurumurthy Naidu
2. Thota Rama Rao (died) Others ...Respondents/ Defendants
To:
5th Respondent:
Perneedi Satyaveni, W/o. Sathi Raju, age 58 years, D.No. 70-17A-25/11/1, Soujanya Nagar, Kakinada, Kakinada Dist.,
The Petitioner filed above petition preying Hon'ble Court to add you as 5th Defendant as legal heir of deceased 2nd Defendant in above suit. Take notice that you are hereby directed to appear before above Hon'ble Court on 19-11-2024 at 10.30 AM to submit your answer. Otherwise the matter will be decided in your absence. This notice was issued as per the order of Hon'ble Court through this paper publication.
D.SURYANARAYANA MURTHY
V.VIJAYARAJ KUMAR
V.KONDALA RAO
Advocates, Kakinada
Cell: 8247256301, 9177313333